REGD: NO. H 18 | విడిప్రతి 0-20 పై. | 16-7-65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | [ సంచిక 28

# మంత్రివర్గంలో చేర్పులు: ముఖ్యమంత్రిపై ఒత్తిడి

## సంజీవరెడ్డిగారికి లేని అనుకూలత

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఎంత కాదన్నప్పటికీ, మంత్రివర్గంలో మార్పులు చేర్పులు గురించి ఆయన ఆలోచన చేస్తూనేవున్నారు. ఆయన యెన్నిక

**హైదరాబాదులేఖ**
**మా విలేఖరి**

గురించి వచ్చిన కేసు విచారణ యింత వరకు పెద్ద ఆటంకంగా వుంటూవచ్చింది. జూలై 9 న కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి శ్రీనివాసాచారిగారు యిచ్చిన తీర్పుతో ఇప్పుడా ఆటంకంకూడా తొలగిపోయింది. శాసనసభ్యులలో వివిధవర్గాలు, ముఖ్యంగా చెందినవారు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో పార్టీనాయకునిపైన వత్తిడి తెస్తూనేవున్నారు. జూలై 26 నుంచి శాసనసభ వర్షాకాలసమావేశాలు ప్రారంభమైన తరువాత ఈవత్తిడి యింకా హెచ్చుతుంది.

ఈవత్తిళ్లసంగతి ఎలావున్నా, ముఖ్యమంత్రి చేయబోయే నిర్ణయంపైన రాజకీయనాయకునిగా ఆయన భవిష్యత్తు ఆధారపడి వుంటుందని వేరే చెప్పనక్కరలేదు.

కర్నూలు బస్సునర్వీసుల జాతీయకరణ కేసులో సుప్రీంకోర్టు తీర్పుకారణంగా సంజీవరెడ్డిగారు తమ ముఖ్యమంత్రిపదవికి రాజీనామా పెట్టినప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ఆయన స్థానంలో ముఖ్యమంత్రి అయారు. కాని సంజీవరెడ్డిగారే పార్టీనాయకుడుగా కొనసాగారు. తరువాత పార్టీనాయకుడుగాకూడా బ్రహ్మానందరెడ్డిగారు యెన్నికైనప్పటికీ, ఆనాటినుంచి ఈనాటివరకాయన సంజీవరెడ్డిగారు యేర్పాటుచేసిన మంత్రివర్గ వ్యవస్థనే కొనసాగిస్తున్నారు. తోట రామస్వామిగారు బ్రహ్మానందరెడ్డిగారి హయాంలోనే మంత్రిగా నియమింపబడినప్పటికీ, ఆయన గురించిన నిర్ణయంచేసినది సంజీవరెడ్డిగారే. ఆ నిర్ణయాన్నే బ్రహ్మానందరెడ్డిగారు అమలుచేశారు. ఆతర్వాత ఒకరిద్దరిని తమ కిష్టమైనవారిని మంత్రులుగా నియమించడానికి ఆయన ప్రయత్నించినా, సఫలంకాలేకపోయారు.

తమ మంత్రివర్గ సహచరులలో కొందరి శక్తి సామర్థ్యాల గురించి బ్రహ్మానందరెడ్డిగారి అభిప్రాయాలు, సంజీవరెడ్డిగారి అభిప్రాయాలకు భిన్నంగా వున్నాయన్నది రాజకీయ పరిశీలకులకు తెలియనిదికాదు. పరిపాలన సమర్థంగా జరగాలంటే, కొందరిని తొలగించడం, వారి బదులు మరికొందరిని వేసుకోవడం అవసరమని

—తరువాయి 7 వ పేజీలో



**ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి**
ఎన్నికదావాలో విజయంపొందారు. మంత్రివర్గ విస్తరణలో స్వతంత్రిస్తారా? అనుసరిస్తారా?

# తిమ్మారెడ్డిగారిని కాంగ్రెస్‌నుండి తొలగించాలట!

## గిద్దలూరు ప్రసంగంపై 'పేట్రియట్' వ్యాఖ్య: తిమ్మారెడ్డికి ఈసారి ఏపదవి?

[మా హైదరాబాదు విలేఖరి]

గిద్దలూరులో, పిడతల రంగారెడ్డిగారి అధ్యక్షాన జరిగిన కర్నూలుజిల్లా కాంగ్రెసు రాజకీయ మహాసభ, ముందనుకున్నట్లుగానే, సంజీవయ్య, ఆయన సహచరులు హాజరుకాకుండానే జరిగిపోయింది. జిల్లాలో కనీసం మూడునాలుగు తాలూకాలకుచెందిన కాంగ్రెసుప్రముఖులు పాల్గొనలేదు.

సంజీవరెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు వుభయులు పిడతల రంగారెడ్డిగారిని తమ ప్రసంగాలలో, ఎంతో సువ్యవస్థీకృతంగా రాజకీయసభను జరిపించినందుకు అభినందించారు. ఈ సభ యేర్పాటులుమొదలు చర్చనీయాంశాలవరకు అధ్యక్షం వహించింది రంగారెడ్డిగారు. ఏర్పాట్లకు సంబంధించినంతవరకు "రంగన్న సమర్థత మాకు తెలుసు, ఏపనిచేసినా చక్కగా కట్టుదిట్టంగా చేయగలడాయన" అని సంజీవరెడ్డిగారన్న మాటలివి.

తీర్మానాలవిషయం- చిత్తులన్నీ భువనేశ్వర్‌లోను, దుర్గాపూర్‌లోను కాంగ్రెసు అంగీకరించిన కాంగ్రెసులక్ష్యాలకు, కార్యక్రమాలకు సంబంధించిన ప్రకటనలనాధారంగా తయారుచేశారు. తీవ్రమైన సోషలిస్టుకార్యక్రమం కావాలనీ, దొంగవ్యాపారాన్ని అరికట్టాలనీ, ధాన్యం వ్యాపారాన్ని, జీవితావసరవస్తువుల పంపిణీ, పంపకంకూడా జాతీయం కావాలని కర్నూలు మహాసభ కోరింది.



జిల్లాకు సంబంధించి శ్రీశైలంప్రాజెక్టు సత్వరనిర్మాణం, విద్యుత్‌సరఫరా, ఎరువులు-విత్తనాల సరఫరా, సాంకేతికవిద్యాలయాలస్థాపనగురించిమాత్రమేకాక, అంతర్జాతీయ పరిస్థితిగురించికూడా తీర్మానాలు చేశారు.

విషయనిర్ణయసభకు అధ్యక్షత వహించిన తిమ్మారెడ్డిగారు, ఒక కొత్త వివాదాన్ని లేవదీసేటందుకు ఈ సందర్భాన్ని వుపయోగించుకున్నారు. సోషలిజం అంటే తమకింతవరకు అర్థంకాలేదనీ, యింత

—తరువాయి 7 వ పేజీలో

**CROMPTONS**

క్రాంప్టన్ మోటార్లు, కిల్‌బరన్స్ స్టార్టర్లు మావద్ద రెడిస్టాకు కలవు.



**U M S ELECTRO**
Model P. 15
వెల : రూ. 165/- లు మాత్రమే.

శ్రీ వెంకటేశ్వరా రేడియో ఎలక్ట్రికల్స్
ట్రంకురోడ్డు—నెల్లూరు.

బాలాజీ చిట్ ఫండు కంపెనీ
(రిజిష్టర్డు)
ట్రంకురోడ్డు (ఫోన్ : 488) నెల్లూరు
* * * *
16-7-1965
తృతీయ వార్షికోత్సవ సందర్భమున
మా అభిమానులు ఎల్లరకు అభివందనములు
తెలుపుచున్నాము.

